విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

జీవీఎంసీ పొరుగు సేవలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మేయర్‌కు ఏఐటీయూసీ నేతలు వినతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీలో గత అనేక సంవత్సరాలుగా పొరుగు సేవల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులు ఈ ఎస్ ఐ, ఈపీఎఫ్ కు సంబంధించిన సమస్యలు ఒక ప్రైవేటు సంస్థ ద్వారా ఖాతా వివరములు ఎప్పటికప్పుడు అప్డేట్ జరిగేదిని, ప్రైవేట్ సంస్థలు నిలిపి వేయడం వల్ల పొరుగు సేవల కార్మికులపీఎఫ్ ఖాతా వివరములు , ఈఎస్ఐ కార్డుల సమస్యలు జఠిలమై కార్మికులు చాలా సమస్య ఎదుర్కొం టున్నారు అని జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు పడాల రమణ అన్నారు. మంగళవారం మేయర్ కు వినతిపత్రం సమర్పించారు. మేయర్, కమిషనర్ వెంటనే స్పందించి ఈ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కార్మి కులపై ఆధారపడి జీవించే కుటుంబ సభ్యుల ఈఎస్ఐ కార్డులు ఎప్పటికప్పుడు నవీకరణ జరపాలని, కార్మికులకు ఈ ఎస్ఐ కార్డులు, మెడికల్ కార్డులు అందజేయాలని కార్మికుల కుటుంబ అవసరాలకు రుణాలు అడ్వా న్సులు పొందేందుకు ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయానికి జీవీఎంసీ వారు దరఖాస్తులను సిఫార్సు చేయాలి చేయాలి పొరుగు సేవల కార్మికులకు పి ఎఫ్ ఖాతా పాసు పుస్తకాలను ఇవ్వాలని, ప్రమాదాల భారీ పడిన కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ అనుమతి పొందిన ఇతర హాస్పిటల్స్ లో చికిత్స పొందేందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలి. మర ణించిన కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ కార్యాలయం నుండి రావలసిన పరి హారములు ఇతర సొమ్ములను సభ్యులు పొందేందుకు అవకాశం కల్పించాలి. పని మానేసిన కార్మికులకు లభిస్తున్న పెన్షన్ ఇతర సదుపాయాలు పీఎఫ్ ఖాతాలు నుండి మంజూరు జరిగేటట్లు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఐటీయూసీ కార్యనిర్వాహక అధ్యక్షులు కే సత్య నారాయణ కార్యదర్శి కోలా వాణి ప్రియదర్శిని. జీవీఎంసీ కాంటాక్ట్ ఔట్సో ర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లింగాల వెంకటేష్ కార్యదర్శి పిట్టా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన 'నాసా'

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం మండలం సరుగుడు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు నాసా సంస్థ అండతా నిలిచింది. బాధితురాలైన లోచల బాలమ్మ, రాజ కుమారి బట్టలు, వంట సామగ్రి, నిత్యావసర సరుకులను నాతవరం ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిదులు జ్యోతి ప్రేమదాస్, సుజిత్ కాంత్‌లు మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇల్లు నిర్మించుకోవడానికి కూడా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాసా సంస్థ సామాజిక కార్యకర్తలు తాటిపాక శ్రీను, గోపి, డిపిఐఎస్ నాయకుల చిట్టుమూరి కొండబాబ, సామర్ల అప్పారావు పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర మహిళఅధ్యక్షురాలు అనిత

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : కొత్తఅమావాస్యను పురష్క రించుకొని శ్రీ నూకాంబిక అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అదికార్లు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజాలు జరిపించి ఆలయ మర్యాలతో సత్కరించారు. అలాగే పాడేరు మాజీ శాసన సభ్యు రాలు గిడ్డి ఈశ్వరీ కూడ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు కూడ ఆలయ అధికార్లు స్వాగతం పలికి ఆలయ మార్యాలతో సత్కరించారు. వారి వెంట రాష్ట్ర బీసి సాధికార కన్వీనర్ మళ్లసురేంద్ర, పార్టీ నాయకులు మళ్ల సూరిబాబు, యల్లపు శ్రీను, బుద్ద జోగినాయుడు, ఎస్.భానుచందర్, ఆళ్ల జగది, గణేష్ ఉన్నారు.

పరవాడలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ : విద్యార్థుల ఆరోగ్యాన్ని పెంపొందించేందుకే పాఠశాలల్లో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పరవాడ జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. విద్యార్థులు పౌష్టికాహార లోపంతో బాదపడకూడదన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వారంలో మూడు రోజల పాటు విద్యార్థులకు రాగి జావ అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పైల శ్రీనివాసరావు, సిరిపురపు అప్పలనాయుడు, కోనరామారావు, రెడ్డి శ్రీనివాసరావు, బండారు రామారావు, పైల హరీష్, ఎంఈవో సునీత, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ముత్యాలమ్మపాలెం జడ్పీ హైస్కూల్, దిబ్బపాలెం ఎంపీపీ స్కూల్లో సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు రాగిజావ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కెఎస్ మూర్తి, సెక్రటరీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధి విలేఖరులు : డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శోభ కృత్ నామ సంవత్సర ఉగాది సంబరాలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటి మేయర్ జీయ్యాని మాట్లాడుతూ పత్రికా సోదర లందరికీ మా తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధి విలేఖరులు అన్నారు. మీతో పాటు ఈ నూతన సంవత్సర సంబరాలు జరుపుకోవడం మాకెంతో ఆనందంగా ఉందని అన్నారు. పిదప విలేఖరులకు అసోషియేషన్ తరపున ఏర్పాటు చేసిన నూతన వస్త్రాలు, సంప్రదాయ వంటకాలను డిప్యూటీ మేయర్ చేతుల మీదుగా అందజేశారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులు మండల విఆర్‌ఓ లకు ఒకరు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటుంటేఅందరిపై వేటు వేయడం సరికాదని వీఆర్వో జిల్లా అధ్యక్షుడు రామ్ నాయుడు ప్రకటనలు పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం విశాలాంధ్ర దినపత్రికలో, మరో సోషల్ మీడియాలో అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు (ఓ మహిళ వీఆర్వో) లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వచ్చిన కథనాన్ని సబ్ కలెక్టర్ మండల విఆర్వోలు అందరిని స్థాన చలనం కల్పించారని దీనివల్ల రిస్ సర్వేకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ఆయన పేర్కొన్నారు. తామరందరికీ బలి చేయరాదని ఆయన పేర్కొన్నారు. విశాలాంధ్ర కథనానికి స్పందించి జిల్లా విఆర్‌ఓ అధ్యక్షుడు రామ్‌నాయుడు ఖండన ఇచ్చారు. ఆ కథనానికి బాధ్యులె వరున్నారో వారిపై మాత్రమే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అందరిపై స్థానాచలనం కల్పించడం తగదని దానిని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన అధికారులను పత్రిక ముఖంగా కోరారు.

యువగళం పాదయాత్రలో మాజీ మంత్రులు గంటా, బండారు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రజా సమస్యలను తెలుసుకోవటానికి తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర లో భాగంగా మంగళవారం సత్య సాయి జిల్లా కదిరి కి చేరుకున్న నేపథ్యంలో మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపడ చిరంజీవి రావు, నాయకులు లాలం భాస్కరరావు, పైలా ప్రసాదరావు, బొంపా కృష్ణ తదితరులు పాల్గొని లోకేష్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి సంఘీభావం తెలిపారు.

విద్యతో పాటు ప్రోటీన్‌లు కలిగిన ఆహారం : మేయర్

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 98వ వార్డు పరిధిలో ఉన్న అడవివరం హైస్కూల్ లో జగన్ మామ రాగి జావ కార్యక్రమం లో జి.వి.ఎం.సి మేయర్ గోలగాని వెంకట హరి కుమారి పాల్గొన్నారు. కార్యక్రమా నుద్దేశించి మేయర్ మాట్లాడుతూ విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో బాగంగా మంగళవారం నుండి రాగిజావను అందించటలో ముఖ్య ఉద్దేశం విద్యతో పాటు ప్రోటీన్ లు అందిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. మరిన్ని ఉన్నత విద్యను అభ్యసించా కంటే ఆరోగ్యం కావాలి ఆరోగ్యం కావాలి అంటే ప్రొటీన్లు విటమిన్లు కలిగిన ఆహార అలవాట్లను చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పివి, వైకాపా వార్డు అధ్యక్షులు ఎర్ర వరంబాబు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డౌన్స్ సిండ్రోమ్‌పై అవగాహన అవసరం

విశాలాంధ్ర - భీమిలి : ప్రపంచ డౌన్స్ సిండ్రోమ్ దినోత్సవం సందర్భంగా ఆనందపురం భవిత విద్యా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించడమైనది. సహిత ఉపాధ్యాయుడు కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డౌన్స్ సింద్రోమ్ ఒక ప్రత్యేక ముఖ రూపాన్ని, మేధో వైకల్యాన్ని మరియు అభివృద్ధిలో జాప్యాలను కలిగిస్తుంది. ఇది థైరాయిడ్ లేదా గుండె జబ్బులతో సంబంధం కలిగి ఉండవచ్చునన్నారు జన్యుపరమైన సమస్యల వలన పిల్లలలో పలు సమస్యలు తలెత్తుతాయని అన్నారు .గర్భిణీ దశలోనే డాక్టర్ల సలహా మేరకు సరైన వైద్యం తీసుకున్నట్లయితే జన్యుపరమైన సమస్యలు నివారించవచ్చునన్నారు. ముఖ్యంగా మేనరికపు వివా హాలు చేసుకోవడం వలన ఎక్కువగా జన్యుపరమైన సమస్యలు తలెత్తుతాయి అన్నారు వీటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆనందపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల కె.అంజనా కుమారి, సహా ఉపాధ్యాయులు, సహిత విద్య ఉపాధ్యాయురాలు ఐ. నాగమణి పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : యలమంచిలి మండల లైన్ కొత్తూరు గ్రామ పంచాయతీలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను మంగళవారం నాడు డిపిఓ శిరీషరాణి సందర్శించారు. ఆమె మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్వహణ పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టి ఆదర్శంగా తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.తడి పొడి చెత్తవేరు చేసి రోజు వారి సేకరణ చేయాలని సూచించారు. అనంతరం యలమంచిలి మండలాభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని విఆర్వో, పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ ఇంటి పన్నులు, సిని వసూళ్లు, స్పందన కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ మూర్తి, ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్‌డి, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులను మోసగిస్తున్న వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర - విశాఖ : అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తారీఖున నూతన జాబ్ క్యాలెండర్ ప్రకటించి మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి జగన్ మెగా డీఎస్సీ ప్రస్తావన తీసుకురాకపోవడం బాధాకరమైన విషయమని ఏఐ ఎస్ఎఫ్ విశాఖపట్నం జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాల నుండి ఇళ్లకు దూరంగా ఉంటూ కోచింగ్ సెంటర్లకు లక్షల రూపాయలు వెచ్చించి డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న సమయంలో సోమవారం శాసనమండలిలో విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ రాష్ట్రంలో ఇంకా 717 టీచర్ పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్ లో 50,896 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల్లో 39008 టీచర్ పోస్టులు ఉన్నాయని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 11888 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మొత్తం 50896 టీచర్ నియామకాలు జరపకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. 2018 నుండి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు జరపకపోవడంతో ఏకోపాధ్యాయ పాఠశాల సంఖ్య పెరిగిపోయిందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తామని 2018లో శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలస పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని, నేడు అందుకు విరుద్ధంగా ఏకోపాధ్యాయ పాఠశాలలను అమలు చేస్తూ విలీనం పేరుతో ఆ బడులను మూసి వేస్తున్నారని దుయ్యబట్టారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే డీఎస్సీ అభ్యర్థులతో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర - యస్. రాయవరం : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు నూతనంగా రాగి జావ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అందులో భాగంగా మండ లంలో గుడివాడ, తిమ్మాపురం, యస్.రాయవరం, వాకపాడు బంగారమ్మ పాలెం, తిమ్మాపురం, వమ్మవరం, చిన్నగు మ్ములూరు, తదితర గ్రామాల్లో విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు చేతులు మీదుగా రాగి జావ అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కాకర దేవి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, సర్పంచులు కర్రి సత్య నారాయణ, గాడి బుజ్జి, దూళి శ్రీను, పాలపర్తి పాపారావు, భూపతి అప్పారావు, మైలపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, మండల వైసీపీ కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, పెనుగొల్లు పిఎసిఎస్ అధ్యక్షుడు డి. అంజి బాబు, సీనియర్ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, మైలపల్లి రాజారావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీపరదేశిమాంబ ఆలయ వార్షికోత్సవం



విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి ప్రాంత ప్రజల ఆరాధ్య దేవత, భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న జీవీఎంసీ 96వ వార్డు, పులగాలిపాలెం రోడ్డులో గల శ్రీ పరదేశిమాంబ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త శరగడం చిన్నప్పలనాయుడు ఆధ్వర్యంలో వేద పండితులు ఉదయం 06:00 గంటల నుంచి అమ్మవారికి అభిషేకం, కుంకమార్చన నిర్వహించారు. అనంతరం గ్రామ రక్షణార్థం అమ్మవారికి శాంతి శీతలా హోమం జరి పించారు. భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పసుపు, కుంకుమలు సమర్పించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - ఏఎస్‌ఆర్ జిల్లా : విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. జిల్లాలో మంగళవారం నుండి విద్యార్థులకు రాగి జావా పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా జిల్లాలో 2704 పాఠశాలల్లోని 91,412 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుందన్నారు. విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేసిన అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. వసతి గృహాల్లో భోజనాలు ఎలా ఉన్నాయి ? రాగి జావ మీద ఎందుకు ఫోకస్ చేస్తున్నారని విద్యార్థులను ప్రశ్నించారు. వంశపార పర్యంగా, భౌగోళిక పరిస్థితులు కారణంగా రక్తహీనత సమస్యలు ఉంటాయని చెప్పారు. రాగి జావలో ఐరన్, కాల్షియం, పోటాషియం అధికంగా ఉంటాయని అన్నారు. విద్యార్థుల హెచ్‌బి స్థాయిలను అడిగి తెలుసుకున్నారు. క్లాస్ టీచర్ ఉన్నారా, ఇంగ్లీషు టీచరు ఉన్నారాని ఆరా తీసారు. పాఠ్య పుస్తకాలు, డిక్షనరీలు ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు మూడు ఆంగ్ల వాక్యాలు చదవాలని విద్యార్ధలకు సూచించారు. వెయ్యి ఆంగ్ల పధాలను నేర్చుకుంటే ఇంగ్లీషు బాగా మాట్లాడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇఓ ఎస్‌కె సలీం భాషా, డిఆర్‌ఓ పి.అంబేద్కర్, విద్యాశాఖ సహాయ సంచాలకులు ఉదయ భాస్కర్, డిఎస్‌ఓఆర్. శివ ప్రసాద్, డిఎం బి.గణేష్ కుమార్ ,వివిద పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బడి పిల్లలకు రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర - తగరపువలస : ఆనందపురం మండలం గొట్టిపల్లి జిల్లా ఉన్నత పాఠశాల మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన బడి పిల్లలకు రాగి జావ పంపిణీ కార్యక్రమం ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా సర్పంచ్ జగదీశ్వర రావు భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్‌ను ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంను ఉద్దేశించి ఇల్లాపు వెంకట్ జగన్ మాట్లాడుతూ జగనన్న ప్రవేశ పెట్టిన మద్యాహ్న పథకం లో జగనన్న గోరు ముద్ద కార్యక్రమం లో బాగంగా ప్రతీ రోజూ మోనూ మార్చుతూ బలవర్థకమైన ప్రతీ పౌష్టికాహారం తో కూడిన పలు రకాలైన పోషక విలువలు కూడిన 15 రకాల ఆహార పదార్థాల ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంటా జగదీశ్వరరావు, స్కూల్ చైర్మన్ వై.నారాయణ రావు ,వైసిపి నాయకులు చిప్పాద శ్రీను, దొంతల అచ్చెన్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జలమే జీవనాధారం : ఎంపీడీఓ శ్యాంసుందర్

విశాలాంధ్ర - చోడవరం : జలమే జీవనాధారమని, ప్రతీ నీటి బొట్టును సద్వినియోగ పరచుకోవాలని చోడవరం మండల పరిషత్తు అధికారి శ్యాం సుందర్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామ సచివాలయ ప్రాంగణంలో మంగళవారం గ్రామ సర్పంచ్ భవాని అధ్యక్షతన ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో నీటి దినోత్సవం జరుపుకోవడం ద్వారా నీటి విలువ, ఆవశ్యకతను ప్రజలకు అవగాహన కల్పించడం అవుతుందని తెలిపారు. అదే విధంగా నీటి ఉపయోగాలు, దుర్వినియోగం వలన నష్టాలు ప్రజలకు, గ్రామస్థులకు వివరిస్తూ వారిచే నీటి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో ముఖ్యంగా మూడు అంశాలు చర్చించి ఆమోదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్.ఎం. వాడ్రేవు శేషగిరిరావు, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం., వైస్ సర్పంచ్ గణపతి, ఎంపీటీసీ అబ్బాయి, గ్రామ వాలంటీర్స్, సచివాలయ స్టాఫ్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

నూకాల అమ్మవారిని దర్శించుకున్న ఆడారి

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి ఏడువార్డులో నూకాల అమ్మవారి మహోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఏకేసి కాలనీ టిడిపి కాలనీ కొత్త నక్క వాని పాలెం ప్రాంతాల్లో గల ఆలయాల్లో తెల్లవారుజామునుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త ఆడాలి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా వచ్చాక పూజ నిర్వహించారు.

విద్యార్థులకు రాగి జావా పంపిణీ

విశాలాంధ్ర - రావికమతం : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రాగి జావా పంపిణి కార్యక్రమం వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు కోత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ్.అద్దూరీ నానాజీ గట్టా దోరబాబు. దొండపూడీ లో పారశాల చైర్మన్ గట్టెడ్డీ నాగేశ్వరరావు కవుగుంట లో సర్పంచ్ దాసరి వరహాలు. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పారశాల ఉపాద్యాయులు డి నాగసీత అద్దూరి నాగ భూషణం పలువురు నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురంలో వివాహిత మృతి

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో ఆనందపురం గ్రామ పంచాయతీ పరిధిలో మీసాల వారి వీధి లో సోమవారం వివాహిత అనుమానాస్పద రీతిలో మృతి చెందడం కలకలం రేపింది, పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా కుటుంబ సభ్యులు దహన సంస్కా రాలకు ఏర్పాట్లు చేశారు విషయం తెలుసుకుని పోలీసులు రంగ ప్రవేశం చేశారు అసలు ఈ మృతి అనుమానాస్పదంగా జరిగిందా లేక ఎవరైనా చేశారా అనే కోణంలో తల్లి పాలవల సత్యం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు వివరాల్లోకెళ్తే పాలవలస గ్రామానికి చెందిన సత్యం కుమార్తె సత్యవతి ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల సత్యంతో 2006 సంవత్సరంలో వివాహం జరిగింది వీరికి ఇద్దరు పిల్లలు కలరు కానీ మృతురాలు భర్త అనంతకాలంలో వేరే గ్రామానికి చెందిన మహిళతో వివేహేతర సంబంధం కలిగి ఉండడం వల్ల తరపు విభేదాలు వస్తుండేది అప్పటినుంచి ఆమెను వేధిస్తూ ఉండడంతో 2018 సంవత్సరంలో ఆనందపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు తర్వాత భార్యతో మంచిగా నడుచుకుంటూ వివేహేతర సమంత మాత్రం కొనసాగించడం వల్ల మళ్లీ గొడవలు మొదలయ్యాయి ఈ నేపథ్యంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు మీసాల సత్యంపై కేసు నమోదు చేసి, బాడీని పోస్టుమార్టం హాస్పిటల్ తరలించి ఆనందపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆడారి అప్పారావును పరామర్శించిన జేవిఎస్ఎన్

విశాలాంధ్ర బ్యూరో బిఅనకాపల్లి : గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ మాజీ మండల కార్యదర్శి ఆడారి అప్పారావును పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి మంగళవారం పరామర్శించారు. అప్పారావు స్వగ్రామమైన వెంకుపాలెం వెళ్లి ఆయన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయనతోపాటు జిల్లా సహాయ కార్యదర్శి రాజన దొరబాబు, రైతు సంఘం నాయకులు కోరిబిల్లి శంకర్రావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు, ఏవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈగల సురేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు జయకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దతో సంపూర్ణ పౌష్టికాహారం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన జగ నన్న గోరుముద్ద పథ కంతో విద్యార్థులకు సంపూర్ణ పౌష్టికాహారం కలుగుతుందని స్థానిక మండల ఎంపీపీ బి ఈశ్వరి చెప్పారు. స్థానిక మండల కేంద్రంలోని గవర్నమెంట్ హైస్కూల్ లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న గోరుముద్ద పథకం ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంపీపీ ఈశ్వరి, జెడ్పిటిసి సిహెచ్ జానికమ్మ , సర్పంచ్ వి వెంకటరావు విద్యార్థులకు రాగిజావను పంచి ప్రారంభించారు.

అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - అనంతగిరి : ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యం కోసం అంగన్వాడీల కేంద్రాల ద్వారా ప్రత్యేక పథకాలు అందిస్తుందని వీట న్నిటిని సద్వినియోగం చేసుకో వాలని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య లక్ష్మి అన్నారు. మండలంలో గల అనంతగిరి 2, దముకు అంగన్వాడి కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు.చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఆరా తీశారు.గర్భిణీలు బాలింతల తో నేరుగా మాట్లాడారు అంగన్వాడి కేంద్రం ద్వారా మీకు ఏమి ఏమి అందుతున్నాయని అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వము గర్భిణీలు బాలింతల చిన్నారుల ఆరోగ్యం కోసం వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాన్నిప్రవేశ పెట్టిందన్నారు. గర్భిణీల్లో బాలింతల్లో చిన్నారుల్లో రక్తహీనత లేకుండా విధిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.బరువు తక్కువ ఉన్న పిల్లలను ఎప్పటికప్పుడు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు తమ పిల్లలను విధిగా పంపించి పౌష్టికాహారంతో పాటు పూర్వ ప్రాథమిక అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చి ఆహారం తీసుకోలేని గర్భిణీలు బాలింతలకు ఇంటి వద్దకే పౌష్టికాహారం అందించాలన్నారు .ఈ సందర్భంగాఅనంతగిరి 2 అంగన్వాడి కేంద్రం వద్ద గర్భిణీలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మిచేతుల మీదగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతగిరి 2 దముకు అంగన్వాడి కేంద్రం పనితీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సంతోషి కుమారి, సూపర్వైజర్ బి.శాంతి ప్రియ, జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు కే.లక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారమే పరమ ఔషధం

విశాలాంధ్ర - అరకులోయ : బడి పిల్లలకు పౌష్టికాహారమే పరమ ఔషధమని ఎంపీపి రంజపల్లి ఉషారాణి జడ్పీటిసి శెట్టి రోషిని వ్యాఖ్యానించారు. మంగళవారం అరకులోయ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో భాగంగా అదనపు పౌష్టికాహారంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం శీతల పానీయాల కన్నా రాగి జావ అత్యుత్తమ ప్రయోజనాలను కలిగిస్తుందనీ, రాగులలలో ఉన్నటువంటి ఐరన్ కాల్షియంతోపాటు ప్రొటీన్స్,పాలీఫినాల్స్ అలాగే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని అన్నారు.పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో రాగిజావ పంపిణీ బృహత్తర మైనదనీ విద్యార్థుల శారీరక మానసిక పరిపక్వతకు బహుళ ప్రయోజనంగా ఉంటుందన్నారు. మండలంలో గల 138 పాఠశాలలో 5,195 మంది విద్యార్థులకు జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఇప్పటికే ఐదు రోజులు గుడ్డు మూడు రోజులు చిక్కీతోపాటు వారానికి 15రకాల వెరైటీలతో పౌష్టికారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ రాగి జావా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాంబాబు, తాసిల్దార్ వేణుగోపాల్, విద్యాశాఖ అధికారి భారతి రత్నం, ఏటిడబ్ల్యూఓ మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయుడు శెట్టి సుందర్రావు, పెదలబుడు ఎంపీటీసిలు ఆనంద్, భీమరాజు, పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Notice

BEFORE THE HON'BLE ANDHRA PRADESH STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT VIJAYAWADA

F.A.No.99 of 2022

Between:
1. Dantuluri Vijaya Gopala Verma
2. Dantuluri Vijaya Lakshmi
- Appellants/Petitioners
And
1. Gaddam Veera Venkata Rama Prasad Rao
2. Namala Jana Prakash Rao
- Respondents/Opposite Parties

Notice to Respondent – 1
1. Gaddam Veera Venkata Rama Prasad Rao, S/o. Venkata Rao, Hindu, aged about 54 years, Residing at Door No. 10-33/A, Near Police Quarters, Visalakshi Nagar, Visakhapatnam- 43, Visakhapatnam District, Andhra Pradesh.

Take notice that the above-named Appellants filed the F.A. No. 99 of 2022. On the file of Hon'ble Andhra Pradesh state Consumer Disputes Redressal Commission at Vijayawada.

The above appeal is posted to **20.04.2023** for your appearance. Hence, take notice to appear before the Hon'ble Andhra Pradesh state Consumer Disputes Redressal Commission at Vijayawada on the above- mentioned date at 10:30 AM, either in person or through your counsel and file objection if any. Falling which the above case will be decided in your absence.
(By order of the Hon'ble Commission)

ALLADI RADHAKRISHNA, Advocate
Gurunank Colony, Vijayawada.

దీక్షల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ డిమాండ్

విశాలాంధ్ర – దేవీపట్నం : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏజెన్సీ పరిధిలో ఐదుగురు ఆశవర్కర్లు చనిపోయిన కారణంగా 66 రోజుల పాటు ఐటిడిఏ ఎదుట ఆశవర్కర్లు చేసిన దీక్షలకు ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆశవర్కర్లు ధర్నా చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా ఆశావర్కర్స్ యూనియన్ ఆల్ ఇండియా నాయకురాలు రంపచోడవరం జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ మృతి చెందిన ఐదుగురు ఆశవర్కర్ల కుటుంబాలను ఆదుకోవాలని చేపట్టిన 66 రోజుల దీక్షల్లో అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని అప్పటి కాకినాడ జిల్లా కలెక్టర్ హరి కిరణ్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం తో మాట్లాడి అన్ని డిమాండ్స్ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి దీక్షలు విరమింప చేసారు. కానీ నేటికీ సంవత్సర కాలం పూర్తైనా హామీ మాత్రం నీటి మూటగా మారిందన్నారు. ఈ రోజు రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా రంపచోడవరం ఐటిడిఏ ఎదుట ధర్నా చేపట్టటం జరిగిందని, ప్రాజెక్టు అధికారి అందుబాటులో లేకపోవడంతో ఏపిఓ కు మెమోరాండం ఇవ్వటం జరిగిందన్నారు. వారం రోజుల్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చర్చలు జరపాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆశవర్కర్లు అందరూ ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. దీక్షల కాలంగా రెండు నెలల వేతనం ఆశవర్కర్లందరికి బకాయి ఉందని 12 మంది ఆశవర్కర్లకి పేరుతో మూడు సంవత్సరాల నుండి వేతనం ఇవ్వకుండా లలో అధికారులు వెట్టి చాకరి చేయించుకోవటం సిగ్గు చేటని ఆమె విమర్శించారు. ఇప్పటి వరకు నుంచి రికార్ట్స్ కూడా ఇవ్వలేదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒచ్చాక ఆశవర్కర్లకు విపరీతంగా పని భారం పెరిగిందని, గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా వర్కర్లకు కల్పించలేని పరిస్థిల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ ఆందోళన చేపడితే ఎక్కడికి అక్కడ పోలీస్ వారితో నిర్బంధించే పని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో కార్మికులు తగినబుద్ది చెప్తే తప్పా పరిష్కారం కావన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి. సిరిమల్లి రెడ్డి, ఏడు మండలాల ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆలయాల్లో కొత్త అమావాస్య సంభరాలు

విశాలాంధ్ర – అచ్యుతాపురం : గ్రామాల్లో కొత్త అమావాస్య పురస్కరించుకుని భక్తులు వేకువ జాము నుండి శ్రీ నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో కొండకర్ల, అచ్యుతాపురం, చోడపల్లి, వెదురువాడ గ్రామాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో విశిష్ఠ పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు తీసుకున్నారు. సాయంత్రం భాణాసంచా, తప్పిడ గుల్లు, భజన చెట్లు, తాడిపెద్దు సేవ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ కాంతులతో పుర వీధులన్నీ శోబానమాయంగా మారాయి.

విద్య పాటు ఆరోగ్యం కూడా ముఖ్యం

విశాలాంధ్ర – హుకుంపేట : విధ్యార్థులు చదువుతో పాటు మంచి ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని, అందుకు జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో బాగంగా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనంలో నాణ్యమైన భోజనంతో పాటు నూతనంగా రాగిమాల్ట్ పంపిణీ చేస్తుందని ఎంఈవో బాబురావు అన్నారు. మంగళవారం మండలంలోని చట్రాయిపుట్టు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన రాగిమాల్ట్ అంబలిని విధ్యార్థులకు పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాదమిక పాఠశాలల్లో నేటి నుంచి ప్రారంబించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్ పి ముద్దుకృష్ణ, ప్రదానోపాధ్యాయులు సుధకార్.పద్మ తదితరులు పాల్గోనారు.

జగనన్న గోరుముద్దలో మరొక పోషకాహారం

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తోన్న జగనన్న గోరుముద్ద మెనూలోకి మరో పోషకాహారం రాగి జావను చేర్చడం జరిగిందని, ఇకపై వారంలో మూడుసార్లు రాగి జావను విద్యార్థులకు అందించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తెలిపారు. జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకం క్రింద రాష్ట్రంలోని 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో గల 38 లక్షల విద్యార్థులకు రుచికరమైన, పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో మాదిరిగా ప్రతిరోజూ కేవలం అన్నం, సాంబారు కాకుండా వారంలో 15 రకాల మెనూతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడానికి వారంలో 5 రోజులు గ్రుడ్లు, 3 రోజులు బెల్లం, పల్లీ చిక్కీలు ఇస్తున్నామని అన్నారు. మిగిలిన 3 రోజుల్లో కూడా పిల్లలకు తగినంత ఐరన్, కాల్షియం అందించి రక్తహీనతను నివారించేందుకు వీలుగా జగనన్న గోరుముద్దలో రాగిజావను కూడా చేర్చడం జరిగిందని వివరించారు. ఇందుకోసం శ్రీ సత్యసాయి ట్రస్టు భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని, ట్రస్ట్ రూ.42కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.44కోట్లు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకాన్ని 1 నుంచి 10 వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు అమలు కానుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె సుభద్ర , ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి , గ్రంథాలయ చైర్పర్సన్ కొండా రమాదేవి , జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళ , సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త శ్రీనివాస్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : రక్తహీనతతో బాధపడే విద్యార్థిని, విద్యార్థులకు రాగి జావ ఎంతో మేలు చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్ద పథకం ద్వారా అందించనున్న రాగి జావ కార్యక్రమాన్ని లంబసింగి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావు ఆధ్వర్యంలో విద్యార్థినిలకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని లాంచనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండాలంటే రాగి జావ ఆహారంలో భాగం కావాలన్నారు. రాగి జావ తీసుకోవడం వలన రక్తహీనత సమస్య దూరం అవుతుందన్నారు తద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీధర్, ఎస్ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92 వ వార్డు గోపాలపట్నం జెడ్పి హెచ్ బాయ్స్ హై స్కూల్లో

జగనన్న గోరుముద్ద లో భాగంగా మరో పోషకాహారమైన రాగిజావను లాంచనంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బడికి వెళ్లే పిల్లలకు కనీస పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో జగనన్న గోరుముద్ద లో మరో పాషగాహారాన్ని నేటి నుండి ఉదయం పూట రాగిజావను అమరావతి తమ క్యాంపు కార్యాలయంలో లాంచనంగా ప్రారంభించడం వీక్షించామని, జగనన్న గోరుముద్దలో భాగంగా ఇప్పటికే వారానికి 15 రకాల పోషక ఆహారాలని అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు మెనూ మార్చి రుచికరమైన, ఆరోగ్యకరమైన నాణ్యత పోషక విలువలతో కూడిన మెరుగైన మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, గొంతిన నాగరాజు, స్కూల్ ఇన్చార్జ్ మేడం సుజాత , బాబురావు,తోటి ఉపాధ్యాయులు, ఎం డి ఎం లక్ష్మి రూప వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

దేవీపట్నం : రాగి మాల్ట్ తో చిన్నారుల్లో నెలకొంటున్న రక్తహీనత కు చెక్ పెట్టొచ్చని మండల పరిషత్ అధ్యక్షులు కుంజం మురళీ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో రాగి జావ ను చేర్చుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకం కార్యక్రమంను విద్యార్థుల తల్లిదండ్రులు హర్షిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించగా దేవీపట్నం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ మంగళవారం ప్రజాప్రతినిధులు అధికారులు పాఠశాల కమిటీ సభ్యుల సమక్షంలో పాఠశాల యాజమాన్యం చిన్నారులకు రాగిజావను పోస్తూ ప్రారంభించారు.

పెదగంట్యాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమం 65 వ వార్డులోని బాపూజీ కోలనీ,సంజీవ కోలనీ,భానోజీ కోలనీ ప్రాథమిక పాఠశాలాల్లో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధితో పాటు చదువుకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్యార్థుల ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టి గోరుముద్ద ప్రథకంలో మరిన్ని మార్పులు తెచ్చారని తెలిపారు.రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో వైసీపి నేతలు మద్ది శంకర్ రెడ్డి, గూన శ్రీనివాస్, దేముడు, ఆర్మీ సతీశ్,పెంద్ర రాజు,గొల్లపల్లి రాంబాబు, అడిగర్ల రమణ, జానా సతీశ్,అన్నాజీ, సుందరరావు, తెప్పల అప్పారావు, గిరి రాజు, వల్లభరావు, బాబ్జి, ఎల్వి రమణ, చంటి రాజు, రామకృష్ణ, మంగ తదితరులు పాల్గొన్నారు

సీలేరు : జికేవీధి మండలం సీలేరు జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం రాగిజావను విద్యార్థులకు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల ఆరోగ్యానికి అవసరమైన రాగి జావను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామన్న ప్రణీత్, సచివాలయ కన్వీనర్లు బలరాం, డి. ఎస్.లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెందుర్తి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించే జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం నేటి నుండి బడి పిల్లలకు అందిస్తున్నారని 95 వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పేర్కొన్నారు. మంగళవారం పాపయ్యరాజుపాలెం మండల ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా రాగి జావను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలోని 37,63,698 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ ఏటా రూ. 86 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పేరూరి చినబాబు,చిప్పల చందు,అంగటి సూరిబాబు,బొడ్డు దేముడుబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు నూకాలమ్మ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసారు.

నక్కపల్లి : జగనన్న గోరుముద్ద లో భాగంగా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రాగిజావ ను అల్పాహారంగా వారానికి మూడు రోజులు అందించుటకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్. ఏం. రాణి లలిత గారి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా సీఎం జగన్ గారు ప్రత్యక్ష ప్రచార కార్యక్రమాన్ని అందరూ వీక్షించారు, ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధితులుగావిచ్చేసిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ గారు మాట్లాడుతూ రాగిజావ చక్కటి పౌష్టికాహారం అని, విద్యార్థిని, విద్యార్థులంతా దీనిని తీసుకోవడం ద్వారా రక్తం ఉత్పత్తి పెరిగి,రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకోవాలని,ప్రభుత్వం వారు విద్యకు పెద్దపీట వేస్తున్నారని అన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం గారు,వైస్ ఎంపీపీ లు, వీసం నానాజీ, ఈశ్వరరావు, ఎంపీటీసీ లు కొల్నాటి బుజ్జి, కొప్పిశెట్టి హరిబాబు, వార్డ్ మెంబర్లు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కర్రి పద్మ గారు, వైస్ చైర్మన్ లోవకన్నబాబు, కమిటీ మెంబర్లు,కొల్నాటి నానాజీ, ఎంపీడీఓ గారు, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు అప్పారావు, బాబూజీ,వీడీ కుందూరు రాజు, విశ్వనాధ్, సత్యవతి, రమణ, సుమబిందు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట రూరల్ : మండలంలోని పెంటకోట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు రాగిజావ పంపిణీ ప్రారంభించారు. ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇంచార్జ్, ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, విశాఖ ఉత్తర నియోజికవర్గ ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థినీ విద్యార్థులకు రాగి జావ అందజేశారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద ద్వారా మరో పౌష్టిక ఆహారం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. వారంలో మూడు రోజులు ఉదయం పూట రాగి జావ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగమణి, స్కూల్ చైర్మన్ గేదెల చిన్న అప్పలరాజు, అమలకంటి క్రాంతి స్వరూప, ఎంపీటీసీ కలిదిండి సత్యనారాయణ రాజు, పాలపర్తి సతీష్ బోలిశెట్టి శ్రీను, చేపల మనోజ్, ప్రధాన ఉపాధ్యాయులు ఉమ మహేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

యలమంచిలి/రూరల్ : పట్టణం, గ్రామీణంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిపి ప్రారంభించారు. మంగళవారం నాడు పట్టణంలో కొత్తపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎమ్. అప్పారావు, ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తాలు విద్యార్థులకు రాగి జావ ని పంపిణీ చేశారు.అదే విధంగా స్థానిక గర్ల్స్ హై స్కూల్లో స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ విద్యార్థినులకు రాగిజావను పంపిణీ చేశారు.మండలంలో ఏటికొప్పాక గ్రామంలో గల పాఠశాలల్లో ఉపాధ్యాయులు, వైసీపీ నాయకులు సేనాపతి రాము విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ విశ్వనాథం, కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి,పాఠశాలల ఉపాధ్యాయులు, పేరెంట్స్ మోనిటరింగ్ కమిటీ చైర్మన్ చంద్రకళ,విద్యార్థులు పాల్గొన్నారు.

లోకుల గాంధీ స్ఫూర్తితో ఉన్నత స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర – కొయ్యూరు : విద్యావేత్త యువ నేత స్వర్గీయ లోకులు గాంధీ స్ఫూర్తితో విద్యార్థులంతా బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని కొయ్యూరు సీఐ స్వామి నాయుడు సూచించారు. స్వర్గీయ లోకుల గాంధీ స్థాపించిన తోడు ట్రస్ట్ ఆధ్వర్యంలో అతని జ్ఞాపకార్థం విద్యార్థులకు అందించనున్న లోకులగాంధీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ పోస్టర్ ను సిఐ స్వామి నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో మొట్టమొదటిసారిగా ఐఐటి పూర్తి చేసి విదేశాల్లో లక్షలాది రూపాయలు ఉద్యోగం సంపాదించి ఎందరికో ఆదర్శంగా నిలిచిన గాంధీని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. మండలంలో గల పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు ప్రభుత్వ ఉన్నత గురుకుల కేజీబీవీ పాఠశాలలకు వెళ్లి స్కాలర్షిప్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తోడు ట్రస్ట్ ప్రతినిధులతో పాటు ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్ఆర్ బీమా... మరణించిన కుటుంబాలకు ధీమా

విశాలాంధ్ర – చింతపల్లి : వైఎస్ఆర్ బీమా మరణించిన ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా అని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మేల లలిత అన్నారు. మండలంలోని చౌడుపల్లి పంచాయతీ బొర్తి గ్రామానికి చెందిన గెమ్మేలి సుబ్బమ్మ అనారోగ్యంతో ఈ నెల 14న మరణించింది. ఆ కుటుంభానికి తక్షణ ఆర్థిక సహాయంగా వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా రూ.10000 ను ఆ పంచాయతీ కార్యదర్శి కే పూర్ణచంద్రరావు తో కలసి సర్పంచ్ లలిత, మరణించిన సుబ్బమ్మ భర్త లక్ష్మణ రావు కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో వైయస్సార్ బీమా సదుపాయం మరణించిన కుటుంబాలకు ఆర్థిక ధీమా అని, ఇటువంటి ప్రభుత్వంలో ప్రజలందరికీ అన్ని విధాల మేలు జరుగుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు కోరాబు కరుణానిధి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ తిరుపతి రావు పడాల్, వైకాపా నాయకుడు సింహాచలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫోల్డబుల్ ఫోన్‌ల విభాగంలో ఫైండ్ ఎఫ్2 ఫ్లిప్‌ను విడుదల చేసిన ఒప్పో

విశాలాంధ్ర– విశాఖ సిటీ : ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ పరికరాల బ్రాండ్ అయిన ఒప్పో, భారతదేశంలో తన ఫ్లాగ్‌షిప్ ఫైండ్ ఎన్2 %చీ%2 ఫ్లిప్ రూ.89,999 ధరలో అందుబాటులోకి తీసుకు వస్తున్నామని ప్రకటించింది. ఇది మార్చి 17 అర్థరాత్రి 12 గంటల నుంచి ఒప్పో స్టోర్స్ ఫ్లిప్కార్ట్ మెయిన్‌లైన్ రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటుంది. వినియోగదారులు క్యాష్‌బ్యాక్ మరియు ప్రోత్సాహకాల ద్వారా తక్కువలో తక్కువగా రూ.79,999 ధరలో దీన్ని పొందవచ్చు. ఈ పరికరం గురించి ఒప్పోఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దమ్యంత్ సింగ్ ఖనోరియా మాట్లాడుతూ అధినాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ పరికరాన్ని తీర్చిదిద్దామన్నారు. ప్రస్తుత జనరేషన్ అవసరాలు తగిన విధంగా మార్పులు చోటు చేసుకున్న అని చెప్పారు.

విలేజ్ సర్వేయర్ శ్రావణి సస్పెండ్

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న విలేజ్ సర్వేయర్ శ్రావణి నీ సస్పెండ్ చేస్తూ జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఉత్తర్వులు ఇచ్చారు.మంగళవారం ఆమె మునగపాక మండలంలోని పాటిపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే క్షేత్ర తనిఖీ చేశారు. సర్వే ఎలా జరుగుతున్నది ఏమైనా సమస్యలు ఉన్నాయని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వేగంగా కచ్చితంగా సర్వే పనులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సకాలంలో సర్వే పనులు పూర్తి చేయాలన్నారు. విధి నిర్వహణ సక్రమంగా చేయాలని సచివాలయ సర్వేయర్‌ను మందలించారు. అయితే సర్వేర్ను మందలించి కలెక్టరేట్ చేరుకున్న జెసి సర్వేన్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

బాదములు దాని ప్రయోజనాలపై నివేదిక వెల్లడి

విశాలాంధ్ర – విశాఖ సిటీ : బాదములపై చేసిన రెండు నూతన అధ్యయనాలు, ఒక అధ్యయనాన్ని మూడు రోజుల పాటు చేయగా, మరో అధ్యయనాన్ని మూడు నెలల పాటు నిర్వహించగా, అవి బాదముల వల్ల కలిగే ప్రయోజనాలను వెల్లడించాయి. ఈ అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం, ప్రీ డయాబెటీస్ మరియు అధిక బరువు/ఊబకాయంతో బాధపడుతున్న ఆసియన్ భారతీయులలో మూడు నెలల పాటు నిత్యం బాదములు తీసుకోవడం వల్ల వారిలో ప్రీ డయాబెటీస్ పూర్తిగా తగ్గడం లేదా గ్లూకోజ్ స్థాయిలు నియంత్రించబడటం జరిగింది. అధ్యయనంలో పాల్గొన్న దాదాపు ఒక వంతు (23.3 శాతం)మందిలో బ్లడ్ షుగర్ సాధారణ స్థాయికి చేరుకుంది. ఈ రెండు అధ్యయనాలలోనూ 60 మంది ప్రజలు 20 గ్రాముల బాదములు (0.7 ఔన్స్) ను అంటే చిన్న గుప్పెడు పరిమాణంలో ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్‌కు అరగంట ముందు ఈ అధ్యయన కాలంలో తిన్నారు. ఈ బాదముల అధ్యయన ఫలితాలను వెల్లడించేందుకు పూర్తి ఉత్సాహం కనబరిచిన పరిశోధకులు, మొట్టమొదటిసారిగా గణాత్మకంగా గణనీయంగా ప్రీ డయాబెటీస్ స్థాయిలను తగ్గడం తాము చూశామని, డైట్ ద్వారా ప్రీ డయాబెటీస్‌ను తగ్గించడం ను 'హెూలీ గ్రెయిల్ ఆఫ్ మెడిసన్'గా పిలుస్తున్నామన్నారు.

మెగా వాలీబాల్ టోర్నీ

విశాలాంధ్ర/ మారేడుమిల్లి : అల్లూరి జిల్లా మారేడుమిల్లి మండలం వేటుకూరు పంచాయతీ పందిరి మామిడి కోట లో మంగళవారం క్రీడాభారతి ఆధ్వర్యంలో ఉగాది క్రీడోత్సవాలు లో భాగంగా మెగా వాలీబాల్ టోర్నీ నిర్వహించడం జరిగింది. 11 మండలాల క్రీడాకారులందరికీ ఆహ్వానం పంపించినట్లు టోర్నమెంట్లో పాల్గొనే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు క్రీడాభారతి కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షుడు గురుకు శేష్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు బి శెట్టి అప్పాజీ తెలుగు ఉపాధ్యక్షుడు కాశి గాని వంశీకృష్ణ కారం మంగయ్య సావడికోట సర్పంచ్ సాధన ప్రేమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి రూ.10 లక్షల మంజూరు

విశాలాంధ్ర – ముంచింగి పుట్టు : మండలం సుజన కోట పంచాయతీ కుమ్మరపుట్ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షల మంజూరయ్యాయి. గ్రామ సర్పంచ్ రమేష్ వినతి మేరకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ అరబీరు సుభద్ర,ఈ నిధులను తన జిల్లా పరిషత్ నుంచి విడుదల చేశారు. నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న అంచనా పనులను మంగళవారం వైఎస్ఆర్సిపీ నేత జల్లిపల్లి మూర్తి పరిశీలించారు. ఆ గ్రామంలో మంగళవారం డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదిత అంచనా పనులు స్థానిక సర్పంచ్ రమేష్ తో కలిసి మూర్తి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు. గడపగడపలోనూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూనే మరోపక్క అవసరమైన ప్రతి చోటా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందని చెప్పారు. కుమ్మరపుట్ లో డ్రైనేజీ నిర్మాణం అవసరాన్ని జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర దృష్టికి స్థానిక సర్పంచ్ రమేష్ తీసుకెళ్లిన నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన రూ.10 లక్షల మంజూరు చేసిన విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

ట్వింకిల్ విద్యా నికేతన్ ఉగాది వేడుకలు

విశాలాంధ్ర – పెదగంట్యాడ : పెదగంట్యాడ ట్వింకిల్ విద్యా నికేతన్ పాఠశాలలో నందు ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాదిలో ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంటీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది. ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. మన తెలుగు నెలలు ప్రకారము మనకు చైత్ర మాసము అనగా ఉగాది నుండి కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఉగాది నాడు షడ్రుచులు అనగ పులుపు,తీపి, కారం, వగరు,ఉప్పు మరియు చేదు రుచులు కలిస్తే నే ఉగాది పచ్చడి.పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక. బెల్లం- తీపి- ఆనందానికి ప్రతీకఉప్పు- జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం వేప పువ్వు- చేదు- బాధకలిగించే అనుభవాలు చింతపండు- పులుపు- నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు పచ్చి మామిడి ముక్కలు- వగరు - కొత్త సవాళ్లు కారం- సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు. చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మదేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాధ ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంటీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.

జి - 20 సదస్సు ఏర్పాట్లపై మేయర్ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జి-20 సదస్సు ఏర్పాట్ల వివరాలను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, అదనపు కమిషనర్లు వర్మ, డాక్టర్ బి సన్యాసిరావుల డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ దామోదర్ నుండి జి - 20 పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జి 20 సదస్సుకు దేశ విదేశాల నుండి సుమారు 200 మంది అతిథులు వస్తున్నందున వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని అవి దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అతిథులు ప్రయాణించే మార్గాలలో విద్యుత్ అలంకరణ, గ్రీనరీ, ఆకర్షణీయమైన పెయింటింగ్ తో తీర్చిదిద్దాలని, పారిశుద్ధ్యం, ప్రాంతాలను తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వినియోగిలేని కేబుల్ వైర్లను, ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి, మిగిలిన కేబుల్ వైర్లు వేలాడకుండా క్రమబద్ధీకరించాలని, భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్డు మార్జిన్లో వేయకుండా నిఘా ఉంచాలన్నారు. విశాఖ తీర ప్రాంతం మరింత ఆకర్షణంగా ఉండే విధంగా చూడాలన్నారు. అతిథులు జీవీఎంసీ కి సంబంధించిన ప్రాజెక్టులను తిలకించేందుకు చర్యలు చేపట్టి నగర కీర్తిని పెంచాలని అధికారులను ఆదేశించారు.

భక్తులతో కిటకిట లాడిన బైరవాలయం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి క్షేత్ర పాలకుడు బైరవస్వామివారి ఆలయం మంగళవారం కొత్త అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది. వేకువ జాము నుంచి మధ్యహన్నాం వరకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, ఒడిశా నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. దీంతో భక్తులు సుమారు కిలోమీట రువరకు క్యూలో బారులుతీరి కనిపించారు. భైరవస్వామిని దర్శించుకున్న అధిక శాతం భక్తులు అమృతకలశాలను మొక్కుబడులుగా సమర్పించడంతో పాటు పంచామృతాభిషేకాలు జరిపించుకున్నారు. సర్వగ్రహ దోష నివారణార్థం ఆలయ పరిశరాల్లో నూనె దీపాలు వెలిగించారు. భక్తుల రద్దీని ముందుగానే ఊహించి సూపరిండేంట్ జి.ఎస్.కే ప్రసాద్ ఆద్వర్యంలో సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్, ఐటిడి ఏ పి ఓ, సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - పాడేరు : జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడి ఏపిఓ రోణంకి గోపాల క్రిష్ణ, సబ్ కలెక్టర్ అభిషేక్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేసారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉగాది అనగా నక్షత్ర గమనమని చైత్ర శుద్ధ పాద్యమినాడు ఉగాది వస్తుందన్నారు.

గొర్రెలు, మేకలకు పారుడు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర - అనంతగిరి : అఅనంతగిరి మండలంలో గొర్రెలు, మేకలకు పారుడు వ్యాధి నిరోధక టీకాలు మరియు పశు వులకు గాలి కుంటు (డెక్కజడుపు) వ్యాధి నిరోధక టీకాలు విస్తృతంగా చెయ్యడం జరుగుతుంది. గ్రామాలలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సచివాలయ పశుసంవర్ధక సహాయకులద్వారా వ్యాధిబారినపడిన పశువులకు చికిత్స చెయ్యడం జరుగుతుంది .దీనిలో భాగంగా పినకోట పంచాయితీ పందిరిమామిడి, దిబ్బపాలెం , కోరపర్తి, వెలగలపాడు, బల్లగురువు మరియు చింతపాక గ్రామాలలో గత రెండురోజులుగా ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధిబారిన పడిన పశువులకు చికిత్స చేయడమైనది . 524 పశువులకులకు గాలి కుంటు (డెక్కజడుపు) వ్యాధి నిరోధక టీకాలు, 816 గొర్రెలు , మేకలకు పారుడు వ్యాధి నిరోధక టీకాలు వెయ్యడమైనది. గ్రామాలలో పశువులకు సోకే పశువ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలి, వ్యాధి లక్షణాలు గ్రహించి పశువులకు సకాలంలో వైద్యం అందిస్తే, వ్యాధులనుంచి పశువులను రక్షించవచ్చునని ,పశువులు అనారోగ్యానికి గురైతే తక్షణమే సచివాలయ పశుసంవర్ధక సహాకులకు తెలియజేయాలని వివిధ అంశములపై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటరినరీ ఆఫీసర్, గ్రామీణ పశు వైద్యకేంద్రం, పినకోట మరియు సచివాలయ పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు

బీపీ కల్లాలులో పందులు స్వైర విహారం

రైతులపై దాడి, పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో వేములవలస రెవెన్యూ పరిధిలో గల బంటుపల్లి గ్రామపంచాయతీలో పందులు రోజు సైర్య విహారం చేస్తూ పంట పంట పొలాలను నాశనం చేస్తున్నాయి వాటిని అడ్డుకున్న రైతులను దాడి చేస్తూ వ్యవసాయాన్ని పాడు చేస్తున్నాయని అనేక మంది రైతులు స్థానిక ప్రజలు వాటి గురించి ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే లేదు లేదని వాపుతున్నారు గుంపులు గుంపులుగా మందలాగా ఒకేసారి వచ్చి పంట పొలాలపై పడి నానా ఇబ్బందులు పెడుతున్నాయి రైతులు వ్యవసాయంపైనే కాయ కష్టం చేసుకుని జీవిస్తున్నారు, అటువంటి వ్యవసాయాన్ని నాశనం చేయడం వల్ల రైతుల లబోదిబోమంటున్నారు, ఈ పందుల పట్ల ప్రజల తరచూ భయభ్రాంతులకు గురవుతున్నారు, ఇప్పటికైనా పంచాయతీ అధికారులు మేల్కొని జీవీఎంసీకి వీటిపై చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు మీసాల సన్యాసిరావు, నర్సింగరావు, పల్లి శంకర్, చంటి ,కోన శ్రీనివాసరావు, విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామం చేరాలంటే ఇలా దాటాల్సిందే

తక్షణం రోడ్డు సదుపాయం కల్పించాలని డిమాండ్

విశాలాంధ్ర - దేవీపట్నం : రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న ఆధునిక కాలంలో కూడా గిరిజన గ్రామాల్లో రోడ్డు సదుపాయం లేని కుగ్రామాలు అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఆకూరు పంచాయితి ఈతపల్లి గ్రామంలో గ్రామానికి చేరువలో ప్రవహించే వాగునకు బ్రిడ్జి నిర్మాణం గ్రామంలోకి చేరుకోవాలంటే ఈ కర్రల వంతెన దాటి వెళ్ళాల్సిందే. వర్షా కాలం వస్తే కొండ వాగులు పొంగటం వలన కనీసం ద్విచక్ర వాహనాలు దాటలేని పరిస్థితి.గ్రామస్థుల వెతలు అన్నీ ఇన్నీ కావు గ్రామస్తుల చెక్క దిమ్మలు కర్రల తో వంతెన నిర్మించుకొని రాకపోకలు సాగిస్తున్నారు అత్యవసర సమయాల్లో అనారోగ్య పరిస్థితుల్లో బయటకు వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే వెళ్ళలేని పరిస్థితి ఈ క్రమంలో ఒక్కోసారి అభం శుభం తెలియని గిరిజనుల ప్రాణాలు గాల్లోనే కలిసిపోతాయి అంబులెన్స్ సేవలు గురించి గ్రామస్థులకు తెలియదు ఇప్పటికైనా ఈత వల్లి కొయ్యలగూడెం ఆకూరు గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించాలని ప్రజలు గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

భక్తి శ్రద్ధలతో కొత్త అమావాస్య పండుగ

విశాలాంధ్ర - మాకవరపాలెం : కొత్త అమావాస్య పండుగను మండల వాసులు మంగళవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ముఖ్యంగా మునిడిపాలెం నూకాలమ్మ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి మహిళలు ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ పండుగను పరిష్కరించుకొని ఆలయ కమిటీ ఆలయాలను విద్యుత్ అలంకరణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఎమ్మెల్యే చొరవతో మినీ స్నానపు ఘాట్ నిర్మాణం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ చొరవతో విడుదలైన నిధులతో సీలేరు మారెమ్మ ఆలయం వద్ద నిర్మిస్తున్న అమ్మవారి పుణ్యస్నానాల ఘాట్ పనులు పూర్తికావచ్చాయి. సీలేరు గ్రామ దేవత మారెమ్మ ఆలయం వద్ద నిత్యం భక్తులు రద్దీగా ఉంటుంది. అదే విధంగా మన్యం శభరిమలైగా పేరుగాంచిన అయ్యప్ప ఆలయం కూడా అమ్మవారి ఆలయం పక్కనే ఉంది. ఈ ఆలయాలకు వచ్చే భక్తులు స్నానాలు చేయడానికి, అమ్మవారి ఉత్సవాల సమయంలో కార్యక్రమాలు నిర్వహించడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని స్థానిక పెద్దలు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో పుణ్యస్నానాలు, ఘాట్ నిర్మించడానికి చొరవ తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఎంపిపి బోయిన కుమారితో మాట్లాడి రూ.5లక్షల మండల నిధులు విడుదలయ్యేలా కృషి చేశారు. ఈ మేరకు మండల నిధులు విడుదల కావడంతో పనులు ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడంతో ప్రస్తుతం అమ్మవారి పుణ్యస్నానాలు, ఘాట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. చిన్నచిన్న పనుల మినహా మిగతా పనులన్ని పూర్తయ్యాయని, పనులు పూర్తి కావడంతో త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘాట్‌ను ప్రారంభిస్తామని పిఆర్ జేఈ జ్యోతిబాబు తెలిపారు.

27వ తేదీ వరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర - నాతవరం : ఈ నెల 27 వరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆర్బికే ద్వారా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, ఎఎంసి డైరెక్టర్ అడిగర్ల నాయుడుబాబు, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపిటిసి చెక్కా ప్రభావతి, వైసిపి నాయకులు కాపారపు వెంకటరమణ, చెక్క జోగిరాజు, శెట్టి లచ్చబాబు, రెడ్డి వరహాలబాబు పాల్గొన్నారు.

దారకొండ ఎంపియుపి స్కూల్‌లో పోషణ పక్వాడ

విశాలాంధ్ర - సీలేరు : జికేవీధి మండలం దారకొండ ఎంపియుపి స్కూల్‌లో గల బాలి బాలికలకు పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా మంగళవారం పౌష్టికాహార విశిష్టతపై అవగాహన కల్పించారు. పోషకాహార లోపం ఎక్కువగా యుక్త వయస్సు గల బాలికల్లో, గర్భిణీల్లో, బాలింతల్లో ఉంటుందన్నారు. రక్తహీనత నిర్మూలించాలంటే అధికంగా పిండి పదార్థాలు, మాంసకృతులు, విటమిన్లు కలిగిన ఆహారం తీసుకోవాలని జికేవీది ప్రాజెక్టు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పోషకాల సమ్మిళితమే రాగి జావా : ఎంపీపీ గొర్లి సూరిబాబు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : మన పూర్వీకులు ఎంతో ఆరోగ్యంగా ఉండడానికి కారణమైన అనేక పోషకాలు సమ్మిళితమే రాగి జావని అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. జగనన్న గోరుముద్దులో భాగంగా మరో పౌష్టికాహారమైన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం_ మండలంలో సీతానగరం, అక్కిరెడ్డి పాలెం తారకరామ కాలనీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. మన పూర్వీకులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రధానమైన రహస్యం రాగిజావేనని చెప్పారు. ప్రస్తుత రోజులో ఎముకలు బలహీన పడిపోతున్నాయన్న.. రక్తహీనత సమస్య ఉందన్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నా... వారంతా కూడా పౌష్టికాహార లోపం కారణంగానే ఆ సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మన పూర్వీకులకు రాని అనారోగ్య సమస్యలు మనం ఎదుర్కోవడానికి కారణం పాశ్చాత్య సంస్కృతి ప్రభావంగా ఏర్పడ్డ ఆహార అలవాట్లేనని ఆయన పేర్కొన్నారు. భారత దేశ సాంప్రదాయం వద్ధతుల ప్రకారం మన ఆహారపు అలవాట్లు కొనసాగించి ఉంటే ప్రజలంతా ఆరోగ్యంగా ఉండే వారిని అన్నారు. అందుకే రాష్ట్ర సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పౌష్టికాహార విలువలతో కూడినటువంటి రాగిజావను విద్యార్థి దశ నుంచే అందజేస్తే అనారోగ్య సమస్యలను తరిమికొట్టే అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ఏ విద్యార్థి పౌష్టికాహార లోపంతో బాధపడిన సందర్భాలు భవిష్యత్తులో ఎదురు కాకూడదనే ఉద్దేశంతోనే ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు...ఈ కార్యక్రమంలో ఎంఈఓ దివాకర్ ,ఎంపిడిఓ కే, ధర్మారావు, వైస్ ఎంపీపీ అయితే ఆనందరాము, సర్పంచ్‌లు రాపేటి నాగేశ్వరరావు, సుంకర చంటి, ఎంపీటీసీ రాపేటి వెంకటేష్, ఆంధ్ర ప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జంపన శివాజీ వర్మ్, పొలమరశెట్టి నరసింగరావు సచివాలయ కన్వీనర్, నార పిన్ని ప్రసాద్, స్కూల్ చైర్మన్‌లు, ఉపాధ్యాయులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరం కేసులో ఒకరు అరెస్టు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలో సైబర్ నేరం కేసులో ఒక వ్యక్తిని గోవా పోలీసులు అరెస్టు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ఇటీవల గోవాలో ఆన్‌లైన్ ఖాతాల నుంచి నగదు అపహరించిన కేసులో గొలుగొండ మండలం జోగింపేట గ్రామానికి చెందిన కన్నూరి దుర్గాప్రసాద్(22)పై కేసు నమోదైంది. అతని కోసం గోవా పోలీసులు గాలింపు చేపట్టారు. సెల్ సిగ్నల్ ఆధారంగా అతను మాకవరపాలెంలో ఉంటున్నట్లు గుర్తించి మూడు రోజులుగా గోవా పోలీసులు ఇక్కడ మకాం వేసి ఆదివారం రాత్రి స్థానికుల నుంచి సమాచారం రాబట్టి సోమవారం మధ్యాహ్నం దుర్గాప్రసాద్ అత్తవారింట్లో ఉంటున్నట్లు తెలుసుకొని అరెస్టు చేశారు. అతనిని గోవా తీసుకువెళుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆయుర్వేద వైద్యం ఆరోగ్యానికి ఎంతో మేలు

విశాలాంధ్ర - చింతూరు : ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా జమాల్ ఖాన్ ఆయుర్వేద ఔషధ వనమూలిక వైద్య సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హెూంమంత్రి సయ్యద్ మహమూద్ అలీ సాదరంగా ఆహ్వానించి తన వైద్య సేవలను కొనియాడుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా జమాల్ ఖాన్ తో మాట్లాడుతూ వనమూలిక వైద్యం ఎంతో విశిష్టతతో కూడినదని. పురాతన కాలం నుండి మానవాళికి ఉపయోగపడే ఆయుర్వేద వైద్య విధానం గూర్చి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ తో రోజు రోజుకు వాతావరణం వేడెక్కి భూమిపై జీవరాశి మనుగడకే సవాలుగా మారిందన్నారు. మనిషి స్వార్థానికి అడవులను విచక్షారహితంగా నరికి వేయడంతో ఎంతో విలువైన ఔషధ మొక్కలు అంతరించి పోయాయని అన్నారు. మానవ మనుగడకు అవసరమయ్యే వనమూలికా ఔషధ మొక్కలు నాటి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి భావి తరాలకు ప్రాణ వాయువును అందించాలన్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఇలాంటి వైద్యాన్ని హైద్రాబాద్ వంటి మహానగరంలో కూడా క్యాంప్ నిర్వహించాలని ఆయన కోరగా జామాల్ ఖాన్ సమాధానం ఇస్తూ వనమూలికలు సరిపడా లభించడంలేదని, సిబ్బంది, మరికొంత మంది వైద్యులు అవసరం ఉంటుందని అన్నారు. అంతే గాక కొంత మంది అల్లోపతి వైద్యులకు ఆయుర్వేదంలో శిక్షణ ఇచ్చి తద్వారా ఎక్కువ పేషెంట్లకు వైద్య సేవలందించలన్నారు. ఔషధ మొక్కలు పెంచేందుకు గాను అటవీశాఖ అధికారులతో మాట్లాడి ఏ మేరకు ఔషధ మొక్కలు అవసరం ఉంటాయో తెలియజేస్తే అటవీశాఖ వారికి ఆదేశాలు జారీ చేసి, ఔషధ మొక్కలు పంపిణీ చేసే విదంగ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి తెలిపారు. కరోనా కష్టకాలంలో లక్షలాదిమంది కరోనా బాధితులకు ఉచితంగా ఆయుర్వేద వద్ధతిలో ప్రత్యేకమైన ఔషధాన్ని తయారుచేసి అందించి ప్రాణదాతగా నిలిచారన్నారు. అనాదిగా ఆయుర్వేదమే మానవాళికి ఆరోగ్యాన్ని ప్రసాదించే దివ్య ఔషధ గుణాలున్న సంజీవని అని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ మానే రామకృష్ణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ జర్నలిస్ట్ కర్ర అనిల్ రెడ్డి. ఎస్కె షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూతో స్వీడన్ వర్సిటీ ఎంఓయూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో స్వీడన్‌కి చెందిన బ్లికింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(బిటిహెచ్) అవగాహన ఒప్పందం చేసుకుంది. మంగళవారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, బిటిహెచ్ వైస్ చాన్సలర్ మేట్స్ విబర్గ్ సంతకాలు చేసి, ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రెండు వర్సిటీలు సంయుక్తంగా నాలుగు సంవత్సరాల కాల వ్యవధితో బదుల్ డిగ్రీ కోర్సును నిర్వహిస్తారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్-మెషీన్ లెర్నింగ్ కోర్సును అందించే దిశగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ బిటిహెచ్ ఆచార్యులను ఏయూలో ఒక సెమిష్టర్ బోధన చేసే దిశగా పంపాలని సూచించారు. అదే విధంగా భవిష్యత్తులో ఏయూ ఆచార్యులను సైతం బిటిహెచ్‌కు పంపడం జరుగుతుందన్నారు.బిటిహెచ్‌తో తమకు 15 సంవత్సరాలుగా సుదీర్ఘ అనుబంధం ఉందని, ఇది మరింత బలోపేతం చేస్తామన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఏయూలో జరిగిన అభివృద్ధి కార్య క్రమాలను వివరించారు. బిటెక్‌లో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ కోర్సును ప్రారంభిచామని, వచ్చే సంవత్సరం నుంచి ఫుడ్ టెక్నాలజీ సైతం ప్రారంభిస్తామన్నరు. స్టార్టప్ రంగంలో భారతీయ విద్యార్థులకు యుకెలో అవకాశాలు విస్తృతం చేసే దిశగా కలసి రావాలని ఆహ్వానించారు. బిటెహెచ్ వీసీ విబర్గ్ మాట్లాడుతూ ఏయూతో విభిన్న రంగాలలో కలసి పనిచేస్తా మన్నారు. కార్యక్రమంలో బిటిహెచ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వాల్టర్, గురుదత్, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఆచార్య రాజేష్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, ఆచార్య జేమ్స్ స్టీఫెన్, రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏయూ తరవున బిటిహెచ్ ప్రతినిధులను సత్కరించారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో పలు గ్రామాల్లో కొత్త అమా వాస్య మ హెూత్సవాన్ని మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. రాజకోడూరులో జెడ్పిటీసీ దూళి నాగరాజు నూకాలమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొప్పుగొండుపాలెంలో స్థానిక యువత తమ నెలవారీ జీతాల్లో కొంత డబ్బులను సమకూర్చుకుని అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.గ్రామాల్లో భక్తులు తెల్లవారుజామున నుంచే అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమ, చీర, రవికలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

యోగ సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం : కమిషనర్ రాజాబాబు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : యోగ సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎంజిఎం పార్కులో జి-20 సదస్సు సందర్భంగా భారతీయ యోగా విద్యనూ దేశ విదేశీయులకు పరిచయం కొరకు సాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లడుతూ జి-20 సదస్సు ప్రతి 20 సంవత్సరాలకు ఒక సారి జరుగుతుందని, అది మన విశాఖ నగరంలో జరగడం మనకు గర్వకారణ మన్నారు. అతిథులకు భారతీయ సాంస్కృతిలో భాగంగా యోగా సాధనతో స్వాగతం పలకడానికి ఈ యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇది నగరంలో ఎంజిఎం పార్కు సెంట్రల్ పార్కు సాగర్ నగర్లో నిర్వహించామన్నారు. నిత్యం యోగా సాధనతో యవ్వనంగా వుండటంతో పాటూ అన్ని ఆరోగ్య సమస్యలు కుదుట పడతాయని, ప్రతి భంగిమ లోనూ ప్రతి అవయం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ప్రాచీన సంస్కృతిని భారత దేశ ప్రజలు ఎప్పుడూ విశ్వసించరని వెలకట్ట లేని ఈ సంస్కృతి, సంప్రదా యాలను పాటించడం ద్వారా ఆరోగ్యం, ఏకాగ్రత, చురుకు దనం, ఉండడంతో పాటు వృద్ధాప్యం దరిచేరాదని తెలిపారు. ఇటువంటి యోగ సాధన ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతీ స్కూలు విద్యార్థులకు యోగా తరగతి తప్పని సరిగా వ్యాయమ ఉపాధ్యాయునకు నేర్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, వై. శ్రీనివాస రావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణ రాజు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి బి సురేష్ కుమార్, డిసి(రెవెన్యూ) ఫణిరాం, కార్యదర్శి నల్లనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవరెడ్డి, జెడి(అమృత్) విజయ భారతి, పిడి(యుసిడి) కె వి పాపునాయుడు, డిపిఓ చక్రవర్తి, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, బొడ్డేపల్లి రాము, సింహాచలం, మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు, ఇతర జివిఎంసి అధికారులు, యోగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల దాడి అంటే ప్రజాస్వామ్యంపైనే దాడి

టీడీపీ డివిజన్ నాయకులు : పాంగి

విశాలాంధ్ర - పాడేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ దళిత ఎమ్మెల్యే డోల,బాల వీరాంజనేయ స్వామి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పై వైసీపీ ఎమ్మెల్యేల దాడిని ఇస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా దాడి జరగడం చాలా దురదృష్టకరమని దీనికి తెలుగు దేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం సమర్పించిన తెలుగుదేశం నాయకులు ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతుంటే అధికార వైసిపి ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని ప్రజల గొంతు ప్రతిపక్షమని సమస్యలు వినే ఓపిక కూడా వైసీపీ ప్రభుత్వానికి లేదని తెలిపారు. అధికార వైసిపి ప్రభుత్వ అరాచకాలు ఆగడాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని వైసిపి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉంది కాబట్టే ఇటీవల రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు నిరుద్యోగులు ప్రజా పక్షమైన తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. వైసిపి ప్రభుత్వ ఏకపక్ష రౌడీయిజం మోనార్క్యాజం తీరు మారకపోతే రాబోయే 2024 ఎన్నికల్లో వైసిపి ప్రజా ఆగ్రహాన్ని చూడక తప్పదని వైసిపి ప్రభుత్వ తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా ఉందని అందుకే వైసిపి నాయకులను భగవంతుడు మంచి బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు చేయాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు వినతి పత్రం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు టిడిపి నాయకులు కర్ణ అచ్చిబాబు, త్రినాథ్, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు డీ... ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర - చింతపల్లి : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలైన సంఘటన మంగళవారం చింతపల్లి, అంతర్ల గ్రామాల మధ్య జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న అంతర్ల గ్రామ సమీపాన రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా డీ కొన్న సంఘటనలో చింతపల్లి నుండి జడుమూరు వెళున్న నాతవరం మండలం సరుకుడు గ్రామానికి చెందిన నువ్వా దుర్గ ముఖానికి గాయాలయ్యాయి. అదే విధంగా మండల కేంద్రంకు చెందిన అల్లంకి మనోజ్ తలకు బలమైన గాయాలయ్యాయి. వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. క్షతగాత్రులు ఇరువురు పరిస్థితి నిలకడగా ఉండడంతో వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

తీవ్ర మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలోని జగదాంబ సెంటర్ సమీపంలో రాఘవేంద్ర లాడ్జిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఫ్యాన్ హుక్కుకు ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. అతడు ఉంటున్న హెూటల్ గది రూములో నుంచి దుర్వాసన వస్తుండడంతో, ఎంత కొట్టినా గది తలుపులు తెరుచుకోకపోవడంతో అనుమానం వచ్చిన హెూటల్ సిబ్బంది టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో విషయం బయటపడింది. ఈ సంఘటనపై టూ టౌన్ సీఐ తిరుమల రావు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. గాజువాక ములగడ హౌసింగ్ బోర్డ్ కాలనీ చెందిన బిరుసు రాజేష్ కుమార్ (28) బీటెక్ చదువుకున్నాడు. హైదరాబాద్ అమెజాన్ లో కొద్దికాలం పనిచేసి ఆ తర్వాత మానేశాడు. విలాసాలకు బాగా అలవాటు పడి మద్యానికి బానిస అయిన అతడు గత కొద్ది కాలంగా తీవ్ర మనస్తాపంతో ఉన్నాడు. మాజీ ఆర్మీ ఉద్యోగి అయినా తన తండ్రి ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషనశాఖలో సెక్యూరిటీ ఉద్యోగం చేస్తున్నాడు. తండ్రిని ఖర్చులు కోసం ఇటీవల రాజేష్ కుమార్ డబ్బులు అడిగాడు. తండ్రి లేదనడంతో ఇంట్లో వాళ్లకు ఫోన్ కూడా చేయడం మానేశాడు. కాగా ఈ నెల 15వ తేదీన నగరంలోని జగదాంబ సెంటర్లో గల రాఘవేంద్ర లాడ్జిలో దిగి నాలుగు రోజులు బస చేశాడు. గడిచిన రెండు రోజులుగా ఈ రూమ్ తలుపులు తెరుచుకోకపోవడం, తీవ్ర దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించగా వాళ్లు తలుపు గది తెరిచి రాజేష్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ తరలించారు. కేసు నమోదు చేసి టూ టౌన్ సీఐ తిరుమలరావు నేతృత్వంలో సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం సద్వినియోగం చేసుకోవాలనిఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి, అసిస్టెంట్ డైరెక్టర్, డా॥ వి. పద్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ఖాదీ బోర్డు వారు ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ఈ ప్రాంత నిరుద్యోగ యువత ముందుకు వచ్చి చిన్న తరహా పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసుకోని ఉపాధి అవకాశాలు పొందాలని ఆమె సూచించారు. ఈ పథకం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఎంతోమంది ఉపాధి అవకాశాలు పొందారని గ్రామీణ ప్రాంతంలో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొంటె మైదాన ప్రాంతానికి దీటుగా అభివృద్ధి చెందడమే కాకుండా ఉపాధి పొందడం ఖాయమన్నారు.